## మజ్జి శ్రీనివాసరావుకు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు శుభాకాంక్షలు



**పార్వతీపురం, 05 సెప్టెంబర్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పుట్టినరోజు సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు జడ్పీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొరతో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు నాయకులను ఆత్మీయంగా పలకరించి, కరచాలనం చేస్తూ పేరుపేరునా అభినందనలు స్వీకరించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## చర్చలు సఫలం.. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ జి.వి.ఆర్.ఎస్. కిషోర్



**పార్వతీపురం, 05 సెప్టెంబర్** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలపై ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయని ఏపీఎన్జీవో మన్యం జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ జి.వి.ఆర్.ఎస్. కిషోర్ తెలిపారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, రెండు పెండింగ్ డీఏలు, ఒక సరెండర్ లీవ్ మంజూరుకు ప్రభుత్వం అంగీకరించడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.పెన్షనర్లకు పూర్వపు అదనపు క్వాంటం పెన్షన్ అమలు, హెల్త్ కార్డుల నెలవారీ చందాను ట్రస్ట్‌కు అప్పగింత, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంపు వంటి నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. త్వరలో ఐఆర్ ప్రకటించడంతో పాటు మిగిలిన కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా శుభవార్త ఉంటుందని తెలిపారుఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏపీజేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, కె.ఎస్.ఎస్. ప్రసాద్, డి.వి. రమణలకు కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాలపై హర్షం చేస్తూ పార్వతీపురం ఎన్జీవో హోం వద్ద ఉద్యోగులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే విజయచంద్ర



**అమరావతి, 05 సెప్టెంబర్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సమర్థవంతంగా అందేలా తీసుకోవాల్సిన చర్యలు, వారి అభివృద్ధికి అవసరమైన తదుపరి కార్యాచరణపై చర్చ జరిగింది. పార్వతీపురం నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే విజయచంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి, సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే విజయచంద్ర పేర్కొన్నారు.

## నాన్ ఇంటర్‌లాకింగ్ పనులతో 10న పలు రైళ్ల రద్దు



**పెద్దపల్లి:** కాజీపేట-బల్లార్షా రైల్వే సెక్షన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రక్రియ తుది దశకు చేరుకుంటోంది. ఇందులో భాగంగా జమ్మికుంట-పొత్కపల్లి మధ్య 17 కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుకు నాన్ ఇంటర్ లాకింగ్ పనులు చేపడుతున్నారు. దీంతో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ అధికారులు ఈనెల 10న పలు రైళ్లను పూర్తిగా, మరికొన్నిం టిని పాక్షికంగా రద్దు చేయడంతోపాటు దూర ప్రాంతాల సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను 30 నుం చి 75 నిమిషాల వరకు నియంత్రించ నున్నా రు. దీంతో పలు రైళ్లపై ప్రభావం పడనున్నది.ఈనెల 10న 17003/04 కాజీపేట-సిర్పూర్ టౌన్, బల్లార్షా- కాజీపేట రామగిరి మెము ఎక్స్‌ప్రెస్‌ను పూర్తిగా రద్దు చేశారు. 17033/34 భద్రాచలం రోడ్-బల్లార్షా, సిర్పూర్ టౌన్-భద్రా చలం రోడ్ సింగరేణి మెము ఎక్స్‌ప్రెస్‌ను వరం గల్-బల్లార్షా, సిర్పూర్ టౌన్-వరంగల్ మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే 17011/12 హైదరాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్-బీదర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేట-సి ర్పూర్ కాగజ్‌నగర్ మధ్య పాక్షి కంగా రద్దు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు విడ్డూరం

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**






**మానకొండూర్ :** కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం మాట అటుంచితే, గత బీఆర్ఎస్ పాలకులు కనీసం రేషన్ కార్డుల్లో అదనపు పేర్లను నమోదు చేయడం, తప్పుల సవరణలు చేయడం కూడా చేయలేకపోయారని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. అలాంటి వారు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్ కన్వెన్షన్‌లో మండలానికి చెందిన 100 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, 53 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. కుటుంబంలో కొత్తగా సభ్యులు చేరినా వారి పేర్లను రేషన్ కార్డుల్లో నమోదు చేయలేదని, కార్డుల్లో ఉన్న తప్పులను సవరించేందుకు కూడా అవకాశం కల్పించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి రేషన్ కార్డుల జారీ, సవరణల ప్రక్రియను చేపడుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కవ్వంపల్లి తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. అలాగే ఆడపిల్లల వివాహాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారన్నారు. చేతగాని గత పాలకులు ఇప్పుడు రోడ్లెక్కి తైతెక్కలాడుతున్నారని విమర్శించారు. మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించి దోచుకోవడం, దాచుకోవడానికే రసమయి పరిమితమ య్యారని ఆరోపించారు. అవినీతి,అక్రమాలు,భూకబ్జాలతో ఆస్తుల కూడబెట్టుకున్న రసమయి ఇకనైనా నీతులు చెప్పడం మానుకోవాలన్నారు. ఎంత అరిచి గీపెట్టినా అబద్ధాలు నిజం చేయడం సాధ్యం కాదనే సత్యాన్ని గ్రహించి రసమయి ఇప్పటికైనా అసత్య ప్రచారాలకు స్వస్తిపలకాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి హితవు పలికారు.రాష్ట్రం ఆర్థిక లేమితో కొట్టుమిట్టా డుతున్నప్పటికీ సంక్షేమ పథకాలను నిరాటంకంగా ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే డా.సత్యనారాయణ చెప్పారు. పథకాల అమలు విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. బిల్లులు చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తబోవని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్, హౌసింగ్ పీడీ, మానకొండూర్, ఊటూరు, గట్టుదుద్దెనపల్లి, దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గంగుల రాంరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మండల సర్పంచుల ఫోరం చైర్మన్ పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, రేవెల్లి రాజలింగం, కోంద్ర సురేష్, మ్యాడ తిరుపతిరెడ్డి, గొల్లెన కొమురవ్వ, కనవేణి అక్షయ, రామడుగు హరీష్, సాయిరి దేవయ్య, తోట శ్రీనివాస్,గొల్లెన కొమురయ్య, దూలం దేవేంద్ర, వీరస్వామి, హరీష్,బుర్ర శ్రీధర్ గౌడ్, వి.శ్రీనివాస్ గౌడే, కనకం కుమార్, చిరంజీవి, కానిగంటి రమేశ్, కనవేణి శ్రీనివాస్, సహదేవ్, ముక్కెర సతీష్ పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

**ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద గౌడ కులస్తుల నిరసన**





**వరంగల్:** ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాలకు చెందిన గౌడ కులస్తుల భూమికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గౌడ కులస్తులు ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.ఉర్సు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 309, 310, 332, 333, 334లో మొత్తం ఎకరం ఆరు గుంటల భూమిని 1994లో ఉర్సు గ్రామానికి చెందిన ఐదుగురు గౌడ కుల పెద్దల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసినట్లు గౌడ కులస్తులు తెలిపారు. ఈ భూమిని కొప్పుల మల్లేశం, మరికొందరు ప్రైవేటు వ్యక్తులు తమదేనంటూ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ రికార్డుల్లో కూడా కొంతమంది ప్రైవేటు వ్యక్తుల పేర్లు చేర్చుకున్నారని గౌడ కులం అధ్యక్షుడు బత్తిని అఖిల్ గౌడ్, సొసైటీ చైర్మన్ మండా వెంకన్న గౌడ్ ఆరోపించారు. సుమారు 300 మంది గౌడ కులస్తులకు సంబంధించిన భూమిని సర్వే చేసి, హద్దులు ఖరారు చేసి న్యాయం చేయాలని వారు రెవెన్యూ అధికారులను కోరారు.అనంతరం గౌడ కులస్తులు ఖిలావరంగల్ తహసీల్దార్ ఎండీ. ఇక్బాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ వారం రోజుల్లో సర్వే చేయించి, భూమి హద్దులను ఖరారు చేస్తామని హామీ ఇచ్చినట్లు గౌడ కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు మదూరి సుధాకర్, నాగపూరి రాజు, నాగేశ్వర్, కుమారస్వామి, రాకేష్, పల్లె రవి, సోమయ్య, గట్టు రమేష్, బుర్ర ప్రవీణ్, బత్తిని రమేష్, నవీన్, పెద్ద నర్సయ్య, లింగమూర్తి, బొమ్మగాని కుమారస్వామి, వెంకటస్వామి, దయాకర్, పోశాల మల్లేశం, గట్టు పెద్ద రమేష్, వేంకటేశ్వర్లు, శివయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య

**దంతాలపల్లి, సెప్టెంబర్ 5 (సుదీక్ష న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కోడంగల్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్, ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం, వరుసగా మూడు సార్లు పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించడం, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా భౌతిక వనరులు సమకూర్చి పాఠశాలను అభివృద్ధి చేయడం వంటి సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. తాను పేద కుటుంబం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. పేద విద్యార్థుల ఉన్నతికి శాయశక్తులా కృషి చేస్తున్నానని, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, దాతలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అందించిన సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు.అవార్డు అందుకున్న కృష్ణయ్యను పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రుచితతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.



